RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 34 పేజీలు: 04 శుక్రవారం 18 జులై 2025

# ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే

## 'బీఆర్ఎస్.. నా దారికి రావాల్సిందే'



మన సాక్షి గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం పంచాయతీ రాజ్ చట్టం 2018ని సవరణ చేస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడం కరెక్టేనని రేవంత్ సర్కార్ నిర్ణయానికి మద్దతు పలికారు.ఆర్డినెన్స్ వద్దని బీఆర్ఎస్ పార్టీ చెప్పడం తప్పని సొంత పార్టీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. నిపుణులతో చర్చించాకే ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్?కు మద్దతు ఇచ్చా.. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు ఎప్పటికైనా నా దారికి రావాల్సిందే.. నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతేనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు కవిత. 2018 పంచాతీయ రాజ్ చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబేనని అన్నారు.

# రేవంత్ నిన్ను వదిలిపెట్టను..



మన సాక్షి గొంతుక డెస్క్ నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా?దానితో నాకు సంబంధమున్నట్లు ఆధారాలున్నాయా?దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నా. నేరుగా నా ముందు నిలబడే ధైర్యం లేక చిట్చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని కేటీఆర్ అన్నారు.ఇక ఈ అంశాన్ని వదిలిపెట్టను.. తప్పకుండా రేవంత్ రెడ్డిని కోర్టుకు లాగుతా అని కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు.

# ఆండ్రూ రస్సెల్ రిటైర్మెంట్




ప్రజా గొంతుక డెస్క్ వెస్టిండీస్ క్రికెట్ జట్టు ప్రముఖ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్. అతను జమైకాకు చెందినవాడు మరియు 37 సంవత్సరాల వయసులో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు.

## 19న 'ఇండియాకూటమి' భేటీ..

మన సాక్షి గొంతుక డెస్క్ ఈ నెల 19న ప్రతిపక్ష ఇండియా కూటమి నాయకుల సమావేశం జరగనున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఈ భేటీ నిర్వహించనున్నారు.



# రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్ కు అనుమతి ఇవ్వండి



మన సాక్షి గొంతుక డెస్క్ సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.తెలంగాణలో రైల్వే అనుసంధానత పెంపు కోసం నూతన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించామని... ఇందుకు రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిందని సీఎం తెలిపారు. రూ.8 వేల కోట్ల విలువైన ఈ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్ కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. రీజినల్ రింగు రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సీఎం తెలిపారు.

# విలన్ల అరెస్ట్ ఖాయం

మన సాక్షి గొంతుక డెస్క్ చిట్‌చాట్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతోందన్నరేవంత్ రెడ్డి విలన్లు క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారంటూ హింట్ ఇచ్చారు.



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఘనంగా కందుల సుధీర్ జయంతి వేడుకలు.



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 17 హైదరాబాద్ బాలానగర్ గౌతమ్ నగర్ ప్రాంతం నందు మంచి పేరు ప్రతిష్ట సంపాదించిన కందుల సుధీర్ గత కాలంలో కరోనా బారిన పడి మరణించారు. అయినా అతని మంచితనం ప్రజల్లో గౌతమ్ నగర్ వాసుల్లో మంచి గుర్తింపు ఉంది. అలాగే వారి బంధువులైన బొద్దు కామేశ్వరరావు బొద్దు లక్ష్మి ఇప్పటికీ అతని మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. కారణం అతను కుటుంబం పట్ల చూపించిన ప్రేమ ఆప్యాయత అనురాగం కాలనీవాసుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న కందుల సుధీర్ అకాల మరణం వారిని చాలా బాధలోకి నెట్టివేసింది. అయినా కూడా 45 సంవత్సరాల కందుల సుధీర్ జయంతి వేడుకలు గురువారం రోజున బొద్దు కామేశ్వరరావు బొద్దు లక్ష్మి అంగరంగ వైభవంగా జరిపారు. అనాధలకు అన్నదానం చేసి పండ్లు పండ్ల రసాలు స్వీట్లు మంచి సుధీర్ పై వారి ప్రేమను పంచారు. ఈ సందర్భంగా బొద్దు కామేశ్వరరావు బొద్దు లక్ష్మి మాట్లాడుతూ కందుల సుధీర్ చేసిన సేవలు చూపిన ప్రేమలు చాలా గొప్పవని వారు కొనియాడారు. మా జన్మంతం కందుల సుధీర్ జ్ఞాపకాలు మమ్మల్ని వెంటాడుతూనే ఉంటాయని వారు అన్నారు. ఈరోజు కందుల సుధీర్ జయంతి సందర్భంగా మేము పేదలకు పంచే అన్నదానం కానీ సీట్లు గాని ఏదైనా అతని ప్రేమ ముందు మా ప్రేమా చిన్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ వ్యాప్తంగా ఉన్న చాలా మంది పేదవారు మరియు వివిధ రకాల రాజకీయ పార్టీ కార్యకర్తలు పాలుపంచుకోవడం మాకు సంతోషమని వారన్నారు. కందుల సుధీర్ పేదల పక్షపాతి పేదల అభ్యున్నతి కోసం పాటుపడే వ్యక్తి ఈరోజు ప్రజల మధ్య లేడు అనే విషయం జీర్ణించుకోలేమని బొద్దు కామేశ్వరరావు బొద్దు లక్ష్మి అన్నారు.

# హలో వికలాంగు.. చలో జగిత్యాల



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 17 జులై మన సాక్షి గొంతుక: (గంగాధర మధుసూదన్)జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ నేత,సీనియర్ నాయకులు నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ హాజరై మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో వికలాంగుల పెన్షన్ 6000, ఆసరా పెన్షన్లు 4000,హామీ ఇచ్చారు. ఏఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలిని పేర్కొన్నారు.ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల భర్తీ చేయాలిని వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలిని ఎస్ఆర్డి జిఓ ను తక్షణమే అమలు పరచాలని. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలిని,క్యారీ ఫార్వాడ్ చేసి ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 13న హైదరాబాదులో ఆసరా పెన్షన్లు పెంపు కొరకు వికలాంగుల మహా గర్జన విజయవంతం చేయడానికి ఈనెల 27న జగిత్యాల లో సన్నాహక సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. వికలాంగులకు ఆహ్వానం తెలుపుతూ జగిత్యాలలో జరుగు సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నట్లు ప్రతి గ్రామంలో వికలాంగులు సన్నాహక సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీలం లక్ష్మి నరసయ్య,నియోజకవర్గ కో ఇంచార్జ్ పోడేటి సునీల్, వికలాంగులు నీలం అరుణ్, నీలం సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.




## పెన్షన్ మాట మరిచిన సీఎం

రంగారెడ్డి, జూలై 17(మన సాక్షి గొంతుక ప్రతినిధి):వికలాంగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు బూడిదకాజేసిన ప్రభుత్వాన్ని ప్రజలు మర్చిపోరని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు కురువునేల్లి వెంకట్ తీవ్రంగా హెచ్చరించారు. నెలకు ?6000 చేయూత పెన్షన్ ఇచ్చే హామీపై ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు వేయని ప్రభుత్వం, ఇప్పుడు మౌనంగా ఉండటం శోచనీయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దీని ఫలితం తట్టుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.కలెక్టరేట్ ఎదుట విరుచుకుపడ్డ వికలాంగులురంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిర్వహించిన ధర్నాలో వెంకట్ మాట్లాడుతూ “ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్నవాడు ఎన్నికల ముందు ఇచ్చిన మాటను తుంచేసుకున్నాడు. పెన్షన్ పెంచకపోతే, మళ్లీ మిమ్మల్ని ప్రజలు గెలిపిస్తారా?” అని నిలదీశారు. పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం అన్యాయమన్నారు.






## స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి...

ఖిల్లా ఘన పూర్ మండల్ జూలై 17 (మన సాక్షి గొంతుక ): ప్రభుత్వం స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలి హామీలు అమలు చేయకుంటే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రభుత్వంకు గుణపాఠం చెప్తాము కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలో జిల్లా కార్యదర్శి యశోద గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన వికలాంగుల పెన్షన్ 6000 పెంచుతామని హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుపుతున్న పెన్షన్ ఎందుకు పెంచడం లేదని అన్నారు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 2023 డిసెంబర్ నుండి 6000 పెన్షన్ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఎందుకు మాట తప్పారని అన్నారు ఇందిరమ్మ ఇండ్లలో 2016 ఆర్పిడి చట్టం ప్రకారం 25 శాతం అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలలోపు పెన్షన్ పెంచకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి వై దుర్గ టౌన్ కమిటీ అధ్యక్షురాలు శ్రీదేవి గారు కమిటీ సభ్యులు టి స్వరూప గారు శ్రీనివాస్ శ్రీకాంత్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శికి మల్లేశం గారు తదితరులు పాల్గొన్నారు.



## శ్రద్దగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, జూలై 17, (మనసాక్షి గొంతుక): విద్యార్థులు శ్రద్దగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్, హైకోర్టు న్యాయవాది పొగాకుల విష్ణువర్ధన్ గౌడ్ అన్నారు. గురువారం చిల్పూరు మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నలభై వేలు విలువైన బ్యాగులు, గొడుగులు, టీషర్ట్స్ అందజేశారు. ఈసందర్భంగా విష్ణువర్దన్ గౌడ్ మాట్లాడుతూ సొంత ఊరికి సేవ చేయాలనే లక్ష్యంతో గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించాలని బోరు వేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈకార్యక్రమంలో సురేఖ, పొగాకుల యాదగిరి, అనసూర్య, పొలబోయిన నరేష్, ఉపాధ్యాయులు సంపత్, సత్యనారాయణ, మంజుల, పద్మజ, వసంత రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట ప్రజలు బ్యాంకు సేవలపై అవగాహన కలిగి ఉండాలని గ్రామీణ ప్రాంతంలో బ్యాంకు సేవలు విస్తరించాలని వీఎస్ఆర్ నగర్ లోనే బ్యాంకు సేవలు అందిస్తున్నామని టిజీవీబీ బచ్చన్నపేట మేనేజర్ గురుప్రీత్ సింగ్ సూచించారు.గురువారం వి ఎస్ ఆర్ నగర్ గ్రామం లో బ్యాంకు మిత్ర కోనేటి వాణిశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులకు బ్యాంకు సేవలు చేరువ చేయడానికి గ్రామంలో బ్యాంకు మిత్రను ఏర్పాటు చేశామన్నారు. బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. బీమా సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలోనే డబ్బులు జమ, డ్రా, రుణాలు చెల్లించే అవకాశం కల్పించామన్నారు. గ్రామస్తులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోనేటి స్వామి,గ్రామస్తులు సత్యనారాయణ మోతే రాజు నాగరాజు నరేశ్, లలిత మౌనిక స్వర్ణ అక్షిత , లక్ష్మి, మహిళా సంఘాల పాల్గొన్నారు.



## పెన్షన్ 6000లకు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం.

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కొంగరకలాన్‌లో...అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు నెలకు రూ.6000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన ఆ హామీ అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు.ఎన్పి ఆర్డి రాష్ట్ర అధ్యక్షులు కురువునేల్లి వెంకట్. గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎన్పిఆర్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ పెన్షన్ పెంపు మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెబుతాం అంటూ హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా పరిపాలనాధికారి కి వినతిపత్రం అందజేశారు. ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో లాగే%% స్థానిక సంస్థలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు తెలంగాణ అసెంబ్లీలో చట్టం చేయాలని కోరారు.సంగారెడ్డి జిల్లాలో పరిశ్రమల కారణంగా అనేక మంది వికలాంగులవుతున్నారని, పట్ల ప్రభుత్వం బాధ్యతతో. వ్యవహరించాలన్నారు. 2016 ఆర్ పి డి చట్టం ప్రకారం ఇందిరమ్మ ఇండ్లలో 25 శాతం అదనపు వాటా ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులు వికలాంగుల చట్టాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ ధర్నాలో జిల్లా అధ్యక్షులు అశాన్న భుజంగారెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, బుస్సు పాండు, మదునాల యాదయ్య, కసాల యాదయ్య, ప్రభాకర్, రజినిరాణి, యాదమ్మ, మహేష్ గౌడ్, ప్రశాంత్, భాస్కర్, నెహ్రూ, డప్పు రాజు, దశరథ, పూర్ణ, మంజుల, తదితరులు పాల్గొన్నారు. జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్‌నగర్ ఇంచార్జిగా మార్ల ఆంజనేయులు సమన్వయం వహించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# లింక్ రోడ్డుకు శంకుస్థాపన



శంషాబాద్, జూలై 17(మన సాక్షి గొంతుక:శంషాబాద్ మండలంలోని పిల్లోనిగూడ నుండి మక్తగూడ, గూడూరు, మల్లాపూర్, నానాజిపూర్ వరకు అనుసంధానించే లింక్ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ రహదారి అభివృద్ధి పనులు రూ.8 కోట్ల 9 లక్షల నిధులతో చేపట్టబోతున్నారు. శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్, విర్లపల్లి శంకర్ కలిసి పునాది వేసారు."ప్రతి గ్రామానికి అభివృద్ధే లక్ష్యం" %-% టి.ప్రకాష్ గౌడ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ %-% "ఇకపై పల్లెలు నిర్లక్షించబడే కాలం కాదు. పట్టణాల మాదిరిగానే రవాణా సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించడమే మా కర్తవ్యం. గ్రామాల మధ్య అనుసంధానంతో ప్రజలకు ఉపాధి, రవాణా, వాణిజ్య అవకాశాలు పెరుగుతాయి" అని వివరించారు."ప్రతి ఓటుకు ప్రతిఫలం చూపిస్తాం" %-% విర్లపల్లి శంకర్షాద్‌నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ మాట్లాడుతూ %-% "జనాలు ఆశతో ఓటు వేస్తే, ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. ఈ రహదారి పల్లెలను కలిప్రాజెక్ట్ మాత్రమే కాదు, స్థానిక అభివృద్ధికి దిక్సూచి. పనుల్లో నాణ్యత కోసం అధికారులు కఠినంగా పర్యవేక్షణ చేయాలి" అని స్పష్టం చేశారు.ప్రజల స్పందన:ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులు మాట్లాడుతూ %-% "ఇప్పటి వరకు మట్టిరోడ్లతోనే నడవాల్సి వచ్చేది. ఇప్పుడు పక్కా రహదావస్తుండటంతో చాలా ఊరట. పిల్లల చదువు, రైతుల రవాణా, పెద్దల అవసరాలు... అన్నిటికీ ఇది మార్గం" అని ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం %-% నాయకుల కృతజ్ఞతలుగ్రామానికి చెందిన నాయకులు కార్యక్రమానికి వచ్చిన శాసన సభ్యులను ఘనంగాస్వాగతించి, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. "ఈ రహదారి వల్ల వాణిజ్యానికి ఊపు వస్తుంది. కాలినడకమార్గం నుంచి పక్కా రహదారి వైపు మారుతున్నాం" అని పేర్కొన్నారు.పాల్గొన్నవారు:మాజీ జెడ్పీటీసీ నీలాటి తన్వి రాజ్, మండల పార్టీ సీనియర్ నాయకుడు కే చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ నాయక్, బ్యాంకు చైర్మన్లు శ్రావణ్ కుమార్, దవణాకర్ గౌడ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్, సర్పంచ్ కర్రే బుచ్చమ్మ, ఎంపీటీసీలు సరిత, రవీందర్, రుద్రా శంకర్ (సుష్మ వెంచర్ అధినేత), గుడాల కృష్ణ గౌడ్, హెూమ్లు నాయక్, కోటేశ్వర్, కే నరసింహ, జుర్కి రమేష్ పటేల్, పి సుధాకర్, శ్రీధర్ గౌడ్, కే మహేష్, బి వెంకటేష్, రఘు, రమేష్, శకర్, శీనూ, అజయ్య, కిష్టయ్య, గౌపాల్ తదితరులు పాల్గొన్నారు.




## క్షయ వ్యాధి అవగాహన పై టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండల్ వైద్యాధికారి డా. గీతాంజలి ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ తుర్కపల్లి ఉప ఆరోగ్యకేంద్రలో నిర్వహించారు.టి.బి సూపర్వైజర్ (%ఋూ%) మహిపాల్, మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయని, క్షయ లక్షణాలు ..రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం ..వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 76 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 16 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 14 మంది సింటమేటిక్ వాళ్ళని %శ-ఝఎ% కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తుతులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డా. గీతాంజలి , టి.బి సూపర్వైజర (%ఋూ%) మహిపాల్, %ఎ×ఎ% కౌన్సిలర్ సురేష్, %ూ% ప్రకాష్, టిబి నోడల్ %జష్ట%. ప్రసాద్,%మీాన్ూ% ప్రవళిక, రమ్య, ఏన్ ఎం లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## తెలంగాణా యూరోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్) పోలాండ్ లో మే నెల 12 వ తేదీన (పోలాండ్) పిస్కి గ్రామంలో కారు ఆక్సిడెంట్ లో మరణించిన మల్యాలకు చెందిన యువకుడు పొన్నం మనోజ్ గౌడ్ (29) కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.వలస కార్మికులుగా వెళ్లినటువంటి తెలుగువారు అక్కడి తెలంగాణ యూరోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గడుగు గంగనర్సయ్య, సాగర్,రాయణవేణి అశోక్, గడుగు రమేష్, ఆకుల శ్రీనివాస్, మల్యాల సుమన్ తదితరులు విరాళాలు సేకరించి పంపించారు. ఆ డబ్బులను గురువారం రోజు 1,56,820/-రూపాయలు పొన్నం మనోజ్ గౌడ్ కుటుంబీకులకు మల్యాల వాసులు దొంతరవేణి శేఖర్, గంగాధర్,గుడిసె అలంకార్, ఆకుల సుమలత, వంగలి శ్రీను, కీసరి గణేష్, గడుగు రవి, రఘు, అనిరుదు,రవి, గీకూరి లక్ష్మణ్, నీలం నారాయణ, రవి, ధర్మేందర్, నరేష్ ప్రశాంత్,రాజు, కిషన్,చరణ్, సుమంత్, దిలీప్ తదితరుల ఆధ్వర్యంలో అందించారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటేశ్వరరావు మనవుడు పుట్టినరోజు సందర్భంగా పలువురు నేతలు ఆశీర్వాదం అందజేసినారు. కార్యక్రమంలో డీసీసిబి సెక్రటరీ కనపర్తి వెంకటేశ్వరరావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,అంబటి వెంకటేశ్వరరావు,ఆలస్యం రవి,తోటకూరి వెంకట నరసయ్య,ఆలస్యం బసవయ్య,నన్నక అప్పారావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు,సామినేని అప్పారావు,ఎల్లంపల్లి చిన్న అప్పారావు,మండేపూడి మదన్,ఆలస్యం శ్రీను,ఆలస్యం శంకర్,నెల్లూరి రమేష్,ఇమ్మడి కాశయ్య,తోటకూరి సత్యం,కిలారి చంద్రశేఖర్,ముత్తినేని వెంకటేశ్వరరావు,బొర్రా ప్రసాద్, వెచ్చ మంగపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## 50 కేజీ బియ్యం వితరణ



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ఏర్పుల రాజు ముస్తాబాద్ లో గుండెపోటుతో మరణించిన మంగలిరమేష్ కుటుంబానికి బీజేపీ జిల్లానాయకులు శీలంరాజు 500 కేజీ ల బియ్యాన్ని అందించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మెరుగుఅంజాగౌడ్. జిల్లాకార్యదర్శిమీససంజీవ్,కరుణాకర్,నాగరాజు,మంగలిబాలయ్య.శ్రీనివాస్,నారాయణ పాల్గొన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 17, (మనసాక్షి గొంతుక): స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం డివిజన్ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యనేతలతో కలసి గణేష్ గౌడ్ మాట్లాడుతూ 19న శనివారం 11 గంటలకు డివిజన్ కేంద్రంలోని అన్విక కన్వెన్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్లు, కో-ఆర్డినేటర్లు, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, ఇంచార్జీ, మండల కో- ఆర్డినేటర్లు, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇంచార్జీలు, మహిళ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతల ఆకుల కుమార్, అక్కెనపల్లి బాలరాజు, తాటికొండ సురేష్ కుమార్, ఇనుగాల నరసింహారెడ్డి, చల్లా చందర్ రెడ్డి, కనకం గణేష్, కుంభం కుమారస్వామి, మారేపల్లి ప్రసాద్ బాబు, యూత్ మండల అధ్యక్షులు గుండె మల్లేష్, గుర్రం ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన

### పిసిసి కార్యదర్శి పగిడిపల్లి కిషోర్



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బొనకల్ మండలం కలకోట గ్రామంలో ఎస్సీ కాలనీ నందు ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్,గ్రామ సర్పంచ్ యంగల దయామని అమరయ్య మొదటిగా యంగల ఆనందరావు, యంగల ప్రభాకర్ ఇళ్లకు శంకుస్థాపన చేసి గ్రామంలో ప్రతి ఒక్కరికి అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం ఇస్తుందని తెలియజేసినారు.ఈకార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు డి హెచ్ ఎఫ్ సి ఎస్ సెక్రటరీ యంగల రవికుమార్,గ్రామ ఎస్సీ సెల్అధ్యక్షుడుయంగలకృష్ణారావు,గ్రామకాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పందుల బెడద నుంచి విముక్తి పొందేందుకు సంచలన నిర్ణయం

-గ్రామ పంచాయతీ కార్యదర్శి పలు మార్లు హెచ్చరించిన మారని వైనం

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా విచ్చలవిడిగా పందుల సంచారం కొనసాగుతుండంతో, వాటి వల్ల చిన్న పిల్లలకు హానికరమని, ఇటీవల గ్రామంలో వాటి కాటు వల్ల చిన్న పిల్లలకు గాయాలు, వడ్ల మార్కెట్ లో రైతులు పండించిన ధాన్యాన్ని నాశనం చేస్తున్నాయని, గృహాలలోకి ప్రవేశించడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు.ఈ క్రమంలో పందుల బెడద నుంచి విముక్తి పొందేందుకు పలు మార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి హెచ్చరికలు జారీ చేసిన తీరు మారలేదు. గురువారం గ్రామంలో కఠినచర్యలతో పాటు పందుల బెడద తప్పించుకునేందుకు గ్రామంలోని పందులను తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కారంచేడు దళిత మృతవీరులకు నివాళులు




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో కారంచేడు దళిత మృతవీరుల 40వ వర్ధంతి సందర్భంగా వారికి జోహార్లు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం జరిగిన సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ 1985 జులై 17న అగ్రకుల కమ్మ కుల దురాహంకారులు దారుణ మారణకాండ సృష్టించి దళితులను వేటాడి వేటాడి నరికి చంపిన రోజు భారతదేశ చరిత్రలో చీకటి రోజు ఒక మాయని మచ్చగా నిలిచిపోయింది ఈ దేశంలో మూడు వేల సంవత్సరాల నుండి అణచివేత గురవుతున్న దళితులు ప్రశ్నించడం నేరంగా మారిపోయింది ఇక్కడ పక్షులు పశువులు రాళ్లు చెట్లు పుట్టలు విష సర్పాలు, పూజించబడుతున్న ఈ దేశంలో కుక్కల కంటే హీనంగా మనిషిని చూసే తత్వం ఇండియాలోనే ఉంది,తప్ప దేశ ప్రయోజనాలు గాని ప్రజల ప్రయోజనాలుకానీఏమాత్రంలేవు.కారంచేడు,లక్షింపేట,చుండూరు దళిత వీరులను స్మరించుకుంటూ ఐక్యంగా తమ హక్కులు సాధించుకోవాలని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీమండలనాయకులుపివెంకటేశ్వర్లు,మందయేసు,నాగరాజ్,గోపి,రాజు,నాగయ్య,శ్రీను,లాజర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# ఉచిత వైద్య శిబిరం

### మహేశ్వరం బీజేవైఎం ఉపాధ్యక్షులు కాట్రావత్ వినోద్ రాథోడ్

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో... బీజేవైఎం మహేశ్వరం ఉపాధ్యక్షులు కాట్రావత్. వినోద్ రాథోడ్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి.. గ్రామంలో ఉన్న పెద్దలు భారీ సంఖ్యలో తరలి రావడం జరిగింది. వైద్యులు ప్రతి ఒక్కరిని సమస్యలు అడిగి తెలుసుకోవడం మరియు ఉచిత వైద్య శిబిరంతో పాటు రక్తం దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు ముందుకొచ్చి రక్తదానాన్ని ఇచ్చి.. ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రతి ఒక్కరికి వైద్యం నిర్వహించినట్లుగా బీజేవైఎం మహేశ్వరం ఉపాధ్యక్షులు కాట్రావత్ వినోద్ రాథోడ్ తెలియజేశారు.. అనంతరం కాట్రవద్ వినోద్ రాథోడ్ డాక్టర్లను ఘనంగా సన్మానించారు చంద్రశేఖర్, శశికాంత్, నరేష్, ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ.. లో ఉన్న పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది పి. తావు, కే కృష్ణ పి సురేష్ పి భాస్కర్ ఎన్. రాజు పి రవి ఏ కృష్ణ కే మోహన్ కె. హరిచంద్ర వి శ్రీను తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు బీజేవైఎం మహేశ్వరం మండల్ ఉపాధ్యక్షులు కాట్రవత్. వినోద్ రాథోడ్ ప్రతి ఒక్కరికి మరియు ఆర్కాన్ ఆస్పత్రి యజమానానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.



## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన మాజీఎంపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, జ్యోతి శ్రీనివాస్ నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన యాచారం మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, జ్యోతి శ్రీనివాస్ నాయక్. తదనంతరం జ్యోతి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దంకా మోగించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలు ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, అర్హులైన వారందరికీ సన్నబియ్యం, తెల్లా రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ 5 లక్షల నుండి10 వరకు పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు తోడుగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదలకు అండగా ఉంటుందని రుజువైందని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆశీస్సులతో మెజార్టీ సీట్లు కైవసం చేసుకోవాలని అన్నారు.



## జల్ పల్లిలో పెద్దల సమక్షంలో..
# బోనాలపండుగ తీర్మానం

### జులై 24న మరియు 27న జల్ పల్లి గ్రామంలో బోనాలు

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జెల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని జల్ పల్లి గ్రామంలో కోట మైసమ్మ సమీపంలో గ్రామ పెద్దల సమక్షంలో ఈనెల తేదీ 24 నాడు కట్ట మైసమ్మ బోనాలు తేదీ 27 నాడు గ్రామ బోనాలు జరుపుకోవాలని గ్రామ పెద్దలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆటపాటలతో బోనాలు జరుపుకోవాలని గ్రామ పెద్దలు.విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో. 16 వార్డు మాజీ కౌన్సిలర్ బుదుమల యాదగిరి. మాజీ ఎంపిటిసి దూడల శ్రీనివాస్ గౌడ్. మాజీ ఎంపిటిసి యంజాల జనార్ధన్. మరియు గ్రామ పెద్దలు దూడల కృష్ణ గౌడ్ యంజాల సురేష్. యంజల సుదర్శన్. కే విట్టల్ బాబా. వై.మహేందర్ వై జంగయ్య. ఎస్ సత్తిరెడ్డి. పోలెమోని జంగయ్య. డి శేఖర్ గౌడ్.ఎస్ గోపాల్ రెడ్డి రాపోల్ నరసింహ. జి రాములు. ఆర్ బాలయ్య. వై రామారావు. పి నాగేష్. వై నరసింహ. జె రాజు. వై యాదగిరి. మరియు గ్రామ పెద్దలు చిన్నల్లు పాల్గొన్నారు

# గత పది సంవత్సరాలలో ఒక్క ఇల్లు ఇవ్వని బి ఆర్ఎస్

### కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ మసూద్



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అని అలింపూర్ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొహమ్మద్ మసూద్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషితో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను ఏం. యల్. ఏ ఇచ్చిండని చెప్పుకోవడం విడ్డూరమని గడిచిన పది సంవత్సరాలలో ఒక్కడబల్ బెడ్ రూమ్ ఇప్పించలేదని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లను మేమే ఇచ్చినామని చెప్పుకుంటూ కేసిఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం విడ్డూరం అన్నారు. నిజంగా బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేయాల్సి వస్తే పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని హితవు పలికారు,



## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక చేయూత

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్ జూలై17, రామకృష్ణాపూర్ కనకదుర్గ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ కోంద్ర రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆటో యూనియన్ సభ్యులు పోగుచేసిన 10000/- రూపాయలను మృతుని భార్య రవళికి గురువారం ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, అధ్యక్షులు ఎనగంటి సంపత్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పాక అంజయ్య, ప్రధాన కార్యదర్శి జీడి రవి, సభ్యులు చెన్నాల సారయ్య, మైకేల్ రాజు, ముల్కల నరసన్న, అల్క పున్నం, పప్పీ మహేష్ వాసంసది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దళిత బహుజన నాయకుల సస్పెన్షన్ ఎత్తివేయాలి ...

### మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు గోడిశాల నవీన్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద యాకమల్లు...



మన సాక్షి గొంతుక/ తోరూర్ జూలై 17.తోరూర్ పట్టణ కేంద్రంలో గురువారం జాతీయ మాల మహానాడు జిల్లా యూత్ నాయకులు ఎనమాల రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జాతీయ మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దళిత బహుజన బిడ్డలు మెరుగు మల్లేశం గౌడ్, చిట్టిమల్ల మహేష్, బాలు నాయక్, లను అనైతికంగా పార్టీ నుంచి బహిష్కరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు,సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ దళిత బహుజనల ఆశయాల కోసం వారి అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తూ పార్టీలో వివిధ హోదాలలో గుర్తింపు తెచ్చుకొని పార్టీలో జరుగుతున్న విధానాలను ప్రశ్నించినందుకు నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఒంటెద్దు పోకడలను సరిచేసుకోవాలని సీనియర్ నాయకులను కలుపుకొని పోవాలని సూచించినందుకు కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని అడిగినందుకు కేవలం దళిత బడుగు వర్గాల బిడ్డలని చూడకుండా అనైతికంగా సస్పెండ్ చేయడం వారి అగ్రవర్ణ నిరంకుశత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు, మీరు అవలంబిస్తున్న విధానాలను సరి చేసుకుని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడాలని కోరడం తప్ప తక్షణమే వాళ్ళ సస్పెన్షన్ ఎత్తివేయకపోతే రానున్న రోజుల్లో మాల మహానాడు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళిత బహుజన బిడ్డల పక్షాన పోరాడుతామని నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో తిరిగి మీ నిరంకుశత్వాన్ని ఎండగడతామని రాబోయే రోజుల్లో దళితుల ఆగ్రహానికి మీరు గురవుతారని హెచ్చరించడం జరిగినది, మీకు ధైర్యం ఉంటే ఇంతకంటే ఎక్కువగా మాట్లాడిన అగ్రవర్ణ నాయకులను సస్పెండ్ చేయాలని ఆ తర్వాత మీ నిజాయితీని నిరూపించుకోవాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు అనపర్తి నగేష్, ఎనమాల అంజయ్య, మగ్గిరి వెంకటేశ్వర్లు, కోడిరెక్కల దినేష్,గందారి యశ్వంత్, ధర్మారపు వెంకన్న,ప్రశాంత్, గందారి రాంచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో వికలాంగులను నామినేటెడ్ సభ్యులుగా నియమించాలి...




ఖిల్లా ఘన్పూర్మండల్ జులై 17 (మన సాక్షి గొంతుక): స్థానిక సంస్థల్లో వికలాంగులను సభ్యులుగా ప్రతినిత్యం కల్పించాలని కోరుతూ నోటిఫికేషన్ రాకముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించాలని వికలాంగుల స్థానం కాదు సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ప్రతినిధి బృందం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అటు వికలాంగుల సంక్షేమ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య గార్లతో వేరువేరుగా సమావేశమైంది స్థానిక సంస్థల్లో నోటిఫికేషన్ ఎన్నికల ప్రక్రియ జ్వరం అందుకున్న తరుణంలో వికలాంగులు అడుగుతున్నది ప్రత్యేక రిజర్వేషన్లు కావని ప్రభుత్వం పై ఎలాంటి ఆర్థిక పడదని వికలాంగులకు ఈ ఎన్నికలలోనే ప్రాతినిధ్యం కల్పించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.సందర్భంగా కమిటీ చైర్మన్ షఫీ అహ్మద్ వైస్ చైర్మన్ దైనం పల్లి మల్లికార్జున్ లు మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ సైతం మేనిఫెస్టో హామీ ఇచ్చినందున స్థానిక సంస్థల్లో వికలాంగులకు కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని రాహుల్ గాంధీ సైతం అభినందిస్తారని తెలిపారు పార్టీ పెద్దలు రాష్ట్ర మంత్రులు అందరూ సానుకూలంగా ఉన్నందున మంత్రి చైర్మన్ ప్రత్యేక చొరవ తీసుకొని చేయాలని కోరారు అత్యంత సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ చైర్మన్ ముత్తి నేని వీరయ్య వర్మ గార్లు ప్రభుత్వం వికలాంగుల పట్ల చాలా సానుకూలంగా ఉందని ప్రజాపాలన ప్రారంభమే వికలాంగులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుపెట్టారని దృష్టికి తీసుకెళ్లి స్థానిక సంస్థల్లో వికలాంగులను నామినేటెడ్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

సందర్భంగా కమిటీ చైర్మన్ షఫీ అహ్మద్ చైర్మన్ దైనం పల్లి మల్లికార్జున్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫల శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు అలాగే టివి సిసి చైర్మన్ ముత్తినేని వీరయ్య గారితోనో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

సమావేశాల్లో గ్రామ పట్టణ స్థానిక సంస్థల్లో వికలాంగులకు రాజ్యాంగబద్ధంగా నామినేటెడ్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని నేతలకు వివరించారు చతిస్గడ్ తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఇప్పటికీ వికలాంగులకు ప్రాతినిధ్యం ఏర్పాటు చేయబడి స్ఫూర్తిదాయకంగా మారిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంత్రి టి వి సి సి చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి కి నివేదించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీఇచ్చి నట్లు ప్రతినిధులు తెలిపారు ఈ కార్యక్రమంలో సాధన కమిటీ సలహాదారులు తుదుం రాజేందర్ రాష్ట్ర నాయకులు శబరి చావ్లా మన్నే పోచయ్య ఎం వెంకటేష్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 18 జులై 2025



## నూతనంగా వచ్చిన ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ కి కి శాలువాలతో సత్కారం

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం నూతనంగా వచ్చినా యస్ బి ఐ పులిచర్ల బ్యాంక్ మేనేజర్ అశోక్ సర్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ సాంబాశివా కి పాల్తి శంకర్ నాయక్, పాల్తి కోటేష్ నాయక్ మరియు పాల్తి హరిలాల్, దేగవత్ పాండు నాయక్ శాలువాలతో సత్కరించడం జరిగింది.

## ఆర్టీసీ సేవలు మరింత మెరుగుపరచడానికి డయల్ యువర్ ఆర్టీసీ డిపో

### మేనేజర్ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత



మేడిపల్లి/ మన సాక్షి గొంతుక ఆర్టీసీ చెంగిచర్ల డిపో పరిధిలో సేవలు మరింత మెరుగుపరచడానికి శుక్రవారం రోజున డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికుల నుండి సలహాలు, సూచనలు తెలియచేసేందుకు గాను డయల్ యువర్ డీ ఎం కార్యక్రమాన్ని నిర్వహించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. శుక్ర వారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు 78930 88433 నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. చెంగిచర్ల డిపో పరిధిలో ని వివిధ రూట్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తామని ఆమె తెలిపారు. డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ప్రతి నెలా మూడో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



## సీఎం సహాయ నిధి పేదోడికి అండ కెఎల్ఆర్

### లబ్ధి దారునుకి సీఎంర్ఫ్ చెక్కు అందజేత,

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామ నికి చెందిన దప్పు భాగ్యమ్మ భర్త లేట్ జంగయ్య సీఎం రిలీఫ్ ఫండ్, ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైనా చెక్కును ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏ. రాజేందర్,మండల సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య ఇందిరమ్మ కమిటీ మెంబర్ కడల భాస్కర్ సీనియర్ నాయకులు కే. జె. ప్రసాద్ పాల్గొన్నారు

## పీర్జాదిగూడలో...బీఆర్ఎస్ గూటికి చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

### మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సమక్షంలో చేరిక




మేడిపల్లి మన సాక్షి గొంతుక పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 3వ డివిజన్ పరిధిలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లకు చెందిన సుమారు 20 మంది నాయకులు 3వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోనేటి వెంకట్ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాయిప్రియ నగర్ కాలనీ బీజేపీ నాయకులు అమర్ పటేల్ తో పాటు నాగరాజు రావు, ప్రశాంత్, మహేష్, ఆంజనేయులు పటేల్, సంతోష్, లక్ష్మారెడ్డి, అబ్దుల్, భాస్కర్, శంకర్, అశోక్, రవికాంత్, సునీల్, రామిరెడ్డి, గౌస్ భాయ్, కిషోర్, టింకు, శామ్యూల్, జోసెఫ్, రవితో పాటు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, 4వ డివిజన్ అధ్యక్షులు యసారం శ్రీనివాస్, 2వ డివిజన్ అధ్యక్షులు బాల్ రాజు, 3వ డివిజన్ జనరల్ సెక్రటరీ పింగళి జోగిరెడ్డి, రెండవ డివిజన్ యూత్ అధ్యక్షుడు కిరణ్ నాయక్, 2వ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల శ్రీనివాస్ అత్యధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## నూతన సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి : రామకృష్ణాపూర్, జూలై 17. మంచిర్యాల జిల్లా తాండూరు నూతన సీఐగా బాధ్యతలు తీసుకున్న దేవయ్య ని తాండూర్ సిపిఐ మండల కార్యదర్శి గురువారం సాలిగామసంతోష్, మాజీ ఎంపీపీ కామెర మల్లయ్య, మాదారం టౌన్షిప్ శాఖ కార్యదర్శి పట్టి శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాల తో ఘనంగా సన్మానించారు.



## డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్ల దగ్గర మౌలిక వసతులు కల్పించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా మంచాల మండల సమీపంలోని లింగంపల్లి గేటు దగ్గర ఉన్న డబుల్ బెడ్ రూమ్ లబ్ధి దారులతో కలిసి గురువారం ఆర్డిఓ ఆఫీస్ లో సూపర్డెంట్ కు డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్ల దగ్గర మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా లో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో లింగంపల్లి గేటు దగ్గర మంచాల మండలంలో ఇండ్లు లేని వారి కోసం 96 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు.నిర్మించిన ఇండ్లకి మంచాల మండలం ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర మంచాల, లింగంపల్లి, నోముల గ్రామాలలో ఉన్నటువంటి చాలామంది పేదవాళ్లలో లాటరీ ద్వారా ఎమ్మార్వో సమక్షంలో లబ్ధిదారులు ఎంపిక చేయడం జరిగింది. గత ప్రభుత్వము ఇండ్లు పూర్తయిన లబ్ధిదారులను గృహప్రవేశం చేయించలేకపోయింది. కొత్త ప్రభుత్వం గృహప్రవేశం చేయిస్తాదని ఆశించి ఓట్లు వేసి గెలిపిస్తే ఈ ప్రభుత్వం వచ్చి కూడా దాదాపు 18 నెలలు అవుతున్న గృహప్రవేశం చేయించమని అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించకపోతే, ఇండ్లు లేని లబ్ధిదారులు ప్రభుత్వం కట్టించినటువంటి డబల్ బెడ్ రూమ్ లోకి స్వయానా గృహప్రవేశం చేసుకొని అందులోనే నివసిస్తున్నారు. ఇప్పటికీ వారి కావలసిన మంచినీళ్లు సౌకర్యం, విద్యుత్ సౌకర్యం , మౌలిక వసతులు ప్రభుత్వ అధికారులు కల్పించలేదు. గురువారం లబ్ధిదారులతో కలిసి ఇబ్రహీంపట్నం ఆర్డిఓ ఆఫీసులో సూపర్డెంట్ కు మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించకపోతే లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ప్రభుత్వ ఆఫీసులను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ జిల్లా నాయకులు రావుల జంగయ్య, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ శ్యాంసుందర్, మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, ఆవుల యాదయ్య, కాళ్ల జంగయ్య, పుల్లగల గోపాల్, లింగంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి, మాజీ సర్పంచ్ రాయకంటి జంగయ్య, మంచాల గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం బాలరాజు, అమృత, సరిత, జ్యోతి, స్వాతి, భాను, మౌనిక, సంతోష తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసిన ఆదిబట్ల గ్రామ రైతులు


## రైతులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల: రంగారెడ్డి జిల్లా అధిబట్ల గ్రామ రైతులు ఆందోళన చేపట్టారు.మా భూములు లాక్కుని మాకు ప్లాట్స్ ,జాబ్స్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో టాటా అడ్వాన్స్ లకు, టి సి ఎస్ లకు కోసం ఆదిబట్ల రైతులు 44,45,51,52,53,100,101,102 108,47 సర్వే నెంబర్లలో గల భూములను ప్రభుత్వానికి భూములు ఇచ్చారు. ఆనాటి ప్రభుత్వం ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం,100 గజాల ప్లాట్లు ఇచ్చి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని ఈసీ శేఖర్ గౌడ్ తెలిపారు.గత ప్రభుత్వంలోని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు.ఆదిబట్ల రైతులు అందరూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,జిల్లా కలెక్టర్ లను కలిసి తమ గోడును విన్నవించుకున్నారని తెలిపారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతు.. తమా ప్రాణాలు కొలిపోయిన మా భూములను వదులుకునే పరిస్థితి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ శేఖర్ గౌడ్,మాజీ సర్పంచ్ దోమల పల్లి సురేష్, జి దర్శన్ ,పల్లె రజనీకాంత్ ,పల్లె నరేందర్, నరసింహ, జన్మ శ్రీశైలం, కోఆప్షన్ నెంబర్ పల్లె శ్రీకాంత్ గౌడ్ ,పాండురంగారెడ్డి ,పెద్ద శ్రీనన్న ,పల్లె శ్రీనివాస్ గౌడ్ , బి.ఆర్. స్ నాయకులు బాబు మహిళలు ,రైతులు పాల్గొన్నారు.



## మాల మహానాడు మండల అధ్యక్షునిగా సల్వాది ప్రభాకర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: జాతీయ మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య ఆదేశాలం అనుసారం గుర్రంపోడు మండలంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు లకుమల మధుబాబు ఆధ్వర్యంలో మండల మాల మహానాడు అధ్యక్షునిగా పాల్వాయి గ్రామానికి చెందిన సల్వాది ప్రభాకర్ ను ప్రధాన కార్యదర్శిగా కల్వపల్లి గ్రామానికి చెందిన గోగు జంగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సల్వాది ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలోని ఉన్న మాల కులస్తులందరినీ ఏకతాటిపైకి తెచ్చి అందరి సహకారంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైనటువంటి వారందరికి అందజేయుటకు కృషి చేస్తానన్నారు. కులస్తులందర్నీ ఐకమత్యం చేస్తూ ముందుకు సాగుతన ని అన్నారు ఈ కార్యక్రమంలో గోగు రమేష్,కాశిమల్ల నగేష్, మాధరి రమేష్, ఎర్ర వినయ్ కుమార్, సల్వాది రజినీకాంత్, మర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## బాలాపూర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో జరిగిన ఆషాడమాసం అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల కష్టాలను తలచుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ,ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, ఇచ్చిన హామీలను ఒక్కటైనా నెరవేర్చలేదు. ప్రజల్ని మోసం చేయడం కొనసాగిస్తోంది. మరోవైపు వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమ్మవారి ఆశీస్సులతో వర్షం కురిపించి, రైతులకు ఉపశమనం కలిగించాలని" వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ సీనియర్ నాయకులు ఒంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, తిమ్మిని గిరేష్, మున్నా మామ, వంగేటి అశ్విన్ రెడ్డి, అరవింద్ గౌడ్, హరి గౌడ్, మోర కృష్ణ మహేశ్వరం నియోజకవర్గంలో నుంచి నలుమూలల నుంచి తరలివచ్చిన తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్. విహెచ్పిఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సమావేశం




మన సాక్షి గొంతిక గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 17 విజయభాస్కర్ఎమ్మార్పీఎస్ జోగులాంబ జిల్లా కో కన్వీనర్ గంజిపేట పరశురాం మాదిగ గారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథి బుర్రి సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జి హాజరై మాట్లాడుతూ ఈ నెల 19న జిల్లా కేంద్రంలో అనంత ఫంక్షన్ హాల్లో నిర్వహించే వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలి.కాళ్లులేనొల్లు, చేతులు లేనోళ్ల, కండ్లు లేనోళ్ల పెన్షన్ పైసలను ఎగగొట్టడం రేవంత్ సర్కార్ కు భావ్యం కాదు.ప్రభుత్వం వికలాంగ, చేయూత పెన్షన్ పై ఇచ్చిన హామీని నెరవేర్చాలి.మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసే 19 జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అనంత ఫంక్షన్ హాల్లో నిర్వహించే సభకు జిల్లా వ్యాప్తంగా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులు పెన్షన్ దారులందరూ అధిక సంఖ్యలో తరలి రావాలి. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగవివరణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ లు రూ 6000 కు అలాగే అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4000 పెంచి అర్హులైన ప్రతిఒక్కరికి అందజేయాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జి పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19 అనంత ఫంక్షన్ హాల్లో నిర్వహించే హాల్ నందు చేయూత పెన్షన్ దారుల ఆవేదన జిల్లా సన్నాహక సదస్సును నిర్వహిస్తున్నామని, ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు వేలాదిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈజిల్లా సదస్సులో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పాల్గొంటారని అందుకు ప్రతి గ్రామం నుంచి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత బీడీ కార్మికులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్.జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నాయకులుఅశోక్ మాదిగ, పరశురాం మాదిగ,కన్నా మాదిగ, మోష మాదిగ,చిన్నపాడు ఆంజనేయులు మాదిగ, ఎక్స్ జెడ్పిటిసి భాస్కర్ మాదిగ, ఎక్స్ ఎంపిటిసి ఎల్లప్ప మాదిగ, యాగంటి మాదిగ,డ్యామ్ వెంకటన్న మాదిగ,రంగస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు



# గుప్పుమన్న గుడుంబా పట్టుకున్న పోలీసులు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 17 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల గ్రామంనికి చెందిన పొన్నం రాధా భర్త సత్తయ్య గౌడ్ ఇంట్లో గుడుంబా అమ్ముతున్నారన్న సమాచారంతో పోలీసులు తనిఖీ చేయగా వారి ఇంట్లో గుడుంబా పాకెట్ల రూపం లో సుమారు 6 లీటర్లు ఉండటంతో గుడుంబా స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేశామని తెలిపారు. గుడుంబా రహిత మండలంగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని మండలంలో ఎవరైనా గుడుంబా తయారు చేసిన, అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని గొల్లపెల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

# మండలంలో ఉన్న రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండలంలో భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని, కేంద్రం ఇస్తున్న పథకాలు రైతులకు అందుతాయని, యాచారం ఏవో రవినాథ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీలో పేరు నమోదు కాకపోతే కేంద్రం నుంచి వచ్చే పెట్టుబడి సాయం ఎకరానికి 6వేల రూపాయలతో పాటు ఇతరత్రా పథకాలు రైతులకు అందవని అన్నారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకొని పథకాల అర్హుల జాబితాలో లిస్టులో పేర్లు దక్కించుకోవాలని కోరారు

## మూడు రోజులలో ఆటో దొంగను

# పట్టుకున్న శంకర్‌పల్లి పోలీసులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి మూడు రోజులలో ఆటో దొంగను పట్టుకున్న ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కద్చుర్ల గ్రామానికి చెందిన దుర్గంచెరువు రాజేంద్రప్రసాద్ (25) మద్యానికి బానిసై జల్సాలకు అలవాటు పడి 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు14 సార్లు వికారాబాద్, మర్పల్లి, మోమిన్ పేట్, చెన్గోముల్, సదాశివ పేట్, పరిగి మొదలైన పోలీస్ స్టేషన్ పరిధిలలో ఆటోలను దొంగతనాలు చేశాడు. అయితే చివరగా సదాశివపేట పోలీస్ స్టేషన్ కేసులో జైలు శిక్ష అనుభవించి పది రోజుల క్రితమే విడుదల అయ్యాడు. ఈనెల 14న శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ లో ఇంటి బయట పార్కు చేసిన ఆటోను రాత్రి సమయంలో దొంగిలించాడు. ఆటోను వేరొక పట్టణంలో ప్యాసింజర్ కి కిరాయికి తిప్పుతూ దానిపై వచ్చిన డబ్బులను జల్సాలకు మద్యం సేవించడానికి ఖర్చు చేశాడు. గురువారం శంకర్‌పల్లి పోలీసులు వెంకిపల్లి దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు ఆటోలో పారిపోతుండగా పట్టుకొని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. అయితే సైడ్ లాక్ వెయ్యని ఆటోలని మాత్రమే టార్గెట్ గా చేసి దొంగతనాలు చేశాడు. మూడు రోజులలో ఆటో దొంగను పట్టుకున్న ఎస్ఐ శ్రీశైలం, కానిస్టేబుల్ శ్రీనివాస్, నాగభూషణం లను సీఐ శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.



## హెచ్సీఏ నిధుల దుర్వినియోగం పై మంచిర్యాల

# డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్

మన సాక్షి గొంతుగా ప్రతినిధి: రామకృష్ణాపూర్ జూలై 17.తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ ధనం గురువారెడ్డి ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు హెచ్సిఏ చేసిన నిధుల దుర్వినియోగం జిల్లా సమ్మర్ క్యాంప్ కి వచ్చిన 15 లక్షలు నిధులను జిల్లా హెచ్సీఏ బాధ్యులు దుర్వినియోగం చేశారని మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ కు తెలంగాణ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్ గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లా హెచ్ సి ఏ క్రీడాకారులకు 15 లక్షల నిధులను వినియోగించకుండా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా నిధులు స్వాహా చేసి క్రికెట్ అభివృద్ధి నీ అడ్డుకున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు . క్రీడాకారులకు జిల్లాలో కనీస వసతులు క్రీడా సామాగ్రి నీ అందించకుండా జిల్లాలో క్రికెట్ అభివృద్ధినీ, నిధులు దుర్వినియోగం చేస్తూ తమ స్వలాభం కోసం వాడుకుంటున్నాడని వారి అవినీతి పై ఎంక్వరీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, జిల్లా కోచ్ జాడి శేఖర్ , సీనియర్ కోచ్ అల్లం గౌతం కుమార్, సభ్యులు ఎండి పాషా, దాసరి ప్రకాష్, పాపారావు,మడే రాజేష్, హరీష్ పాల్గొన్నారు.

# తక్కువ ధరలకే అగ్రికల్చర్ వస్తువులు.

పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతులకు మరింత రాయితీ ఇస్తామని తెలిపిన యజమాని.

గత మూడేళ్ల నుంచి చుట్టుపక్కల ప్రజల నుండి మంచి అదరణ పొందుతున్న ధనలక్ష్మి దుకాణం.!!







తిరుమలాయపాలెం, మన సాక్షి గొంతుకబచ్చోడు గ్రామం బస్టాండ్ సెంటర్ ఖమ్మం నుండి కాకరవాయి ప్రధాన రహదారి వెంబటి నిర్వహించిన ధనలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ దుకాణం. ప్రారంభించిన అతి కొద్ది రోజుల నుండే చుట్టుపక్కల ప్రజల నుండి మంచి ఆదరణ పొందుతున్న దుకాణమని, రైతులకు, చుట్టుపక్క ప్రజలకు అతి తక్కువ ధరలకే ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అగ్రికల్చర్ వస్తువును అందిస్తున్నమన్నారు షాప్ యజమాని రంగాపురం ఉపేందర్. షాపు నిర్వహించిన తేదీ నుండి నాలుగో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఉపేందర్ గురువారం రైతుల మరో గొప్ప శుభవార్త తెలిపారు. అగ్రికల్చర్ వాటర్ పైపులతోపాటు మరే ఇతర వస్తువులైన రైతులకు 20% రాయితీ ఇస్తామని తెలిపారు. సూర్యాపేట, ఖమ్మం ధరలకే ప్రతి వస్తువు మా షాపు వద్ద లభిస్తుందని తెలిపారు. వీధిలైట్లు, సీలింగ్ ఫ్యాన్లు, టేబుల్ ఫ్యాన్లు, ఎయిర్ కూలర్స్, ప్రతి వస్తువు మా షాపులో ప్రత్యేకమైన ధరలకు లభిస్తాయని, అధిక ధరలతో కొనుగోలు చేసిన వస్తువులపై గ్యారెంటీ కూడా లభించునని తెలిపారు. పాడైపోయిన పాత ఎలక్ట్రానిక్ వస్తువులు తక్కువ ధరలకే రిపేర్ చేస్తున్నట్టు చేస్తామని, ఇట్టి అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలకు వినియోగించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9133926983 గల ఫోన్ నెంబర్ ను సంప్రదించమని వారు కోరారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇండ్లు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొమ్మూరిప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బండ నాగారం,గ్రామంలోపోలోజు శశిరేఖ మంజూరైనఇందిరమ్మ ఇల్లు , కు ముగ్గు పోసిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములుపాల్గొని మాట్లాడుతూ. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పేద వాడి అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా ప్రజలకు ఆరు గ్యారంటీలు అమలు చేశామని, సన్న బియ్యం ఉచిత బస్సు , రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, త్వరలోనే మరికొన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ భరత్ కుమార్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీధర్ రెడ్డి, జంగిలి స్వామి, మాజీ ఉపసర్పంచ్ బత్తిని రాజలింగం, ఇజ్జగిరి నరేష్, బాల్ లింగం, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని ఓబుల్ కేశపురం,పెద్దరాంచర్ల గ్రామాలలో క్లస్టర్ ఇన్చార్జిలు మహమ్మద్ గులాం,ఇర్రి రమణారెడ్డి,మహమ్మద్ యాకుబ్ పాషా,మహమ్మద్ రిజ్వాన్ మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామ నాయకులు ఈ సమావేశంలో పాల్గొని వారి యొక్క సమస్యలు అభిప్రాయాలు వెలిబుచ్చారు.అనంతరం క్లస్టర్ ఇన్చార్జిలు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల,గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# చిన్న రామ చర్ల లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని చిన్నరంచర్ల గ్రామంలోఎన్నో ఏండ్లుగా నిరుపేదలు ఎదురుచూస్తు, వారి సొంత ఇంటికలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చబోతుందని ఈ సందర్భంగా చిన్నరామచర్ల గ్రామాలలో నిరుపేద లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కళ్లెం రమేష్ , కొబ్బరికాయలు కొట్టి, భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక ప్రభుత్వమని అన్నారు. ఆనాడు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేకపోయిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లు తామే ఇప్పించామని సంబరాలను నిర్వహించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోవు స్థానిక సంస్థల్ల ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలుస్తుందని దిమా వ్యక్త పరిచారు. కార్యక్రమంలో పిన్నింటి బాపురెడ్డి, నూనె ముంతల, కాసాల కర్ణాకర్, కొత్త కావ్య, బాపురెడ్డి, జోగి రెడ్డి, పద్మ కరుణాకర్ రెడ్డి, బాలయ్య, గాదెపాక అనిల్ ముని, కాసాల కనకచారి, మంగ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు ,కుంటలు నింపకపోతే ధర్నాలు చేస్తాం



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలో ఉన్న అన్ని చెరువులు ,కుంటలు నాలుగు రోజులలో నింపకపోతే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ మండల శ్రేణుల ఆధ్వర్యంలో రైతుల ప్రక్షాన ధర్నాలు చేస్తామని సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులపై కక్షతో నీళ్లను విడుదల చేయక ఇబ్బందులకు గురి చేస్తుందని, గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చెరువులు ,కుంటలు నిండి వ్యవసాయం సస్యశ్యామలంగా ఉందని, ఈ ప్రభుత్వంలో వర్షాలు లేక చెరువులు నింపక నీటి ఎద్దడి ఏర్పడిందని అన్నారు. ఈ కరువుకు రైతులు మళ్లీ వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, నాలుగు రోజులలో చెరువులు కుంటలు నింపకపోతే రోడ్డుపై ధర్నా లు చేస్తామని హెచ్చరించారు.